ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

వ్యవస్థాపన- సాధారణ పరిపాలన (ఎస్.సి) శాఖ – శ్రీ పి. వెంకటేశ్వర రావు, సహాయ విభాగాధికారి (ఎస్.సి) (రిటైర్డ్) – ఎ.పి.ఐ.ఎమ్.ఎ నియమాలు, 1972 లోని ఉత్తర్వులను సడలిస్తూ, తన భార్యకు జరిగిన శస్త్ర చికిత్స కు అయిన వైద్య ఖర్చుల నిమిత్తము రూ. 80,000/- రీయింబర్సు చేయుట – ఉత్తర్వులు - జారీ చేయడమైనది.

సాధారణ పరిపాలన (ఎస్.సి -బి) శాఖ

జీ.ఓ.ఆర్.టి.సంఖ్య.145 తేది.21.01.2019

క్రింది వాటిని చదవండి:

1. జీ.ఓ.ఎమ్.ఎస్.సంఖ్య.74, వైద్య మరియు కుటుంబసంక్షేమ (కె-1) శాఖ, తేది. 5.03.2005.
2. జీ.ఓ. ఎమ్.ఎస్. సంఖ్య.105, వైద్య మరియు కుటుంభ సంక్షేమ (కె-1) శాఖ, తేది.09.04.2007.
3. జీ.ఓ. ఎమ్.ఎస్. సంఖ్య.103, వైద్య మరియు కుటుంభ సంక్షేమ (కె-2) శాఖ, తేది.31.05.2014.
4. శ్రీ పి. వెంకటేశ్వర రావు, సహాయ విభాగాధికారి (ఎస్.సి) ((రిటైర్డ్), సాధారణ పరిపాలన (ఎస్.సి) శాఖ వారి దరఖాస్తు తేది. 24.01.2018.
5. ముఖ్య కార్యనిర్వహణాధికారి, డా. ఎన్ టి ఆర్ వైద్య సేవా ట్రస్ట్ వారి లేఖ సంఖ్య.1275/18, తేది. 18.05.2018.
6. శ్రీ పి. వెంకటేశ్వర రావు, సహాయ విభాగాధికారి (ఎస్.సి) ((రిటైర్డ్), సాధారణ పరిపాలన (ఎస్.సి) శాఖ వారి దరఖాస్తు తేది. 01.06.2018.
7. సాధారణ పరిపాలన (ఎఆర్) శాఖ వారి యు.ఓ.నోటు.సంఖ్య.46023/ఎఆర్ /2018-1, తేది. 22.10.2018.

>><<

ఉత్తర్వు :

పై 4 వ నిర్దేశములో, తన భార్యకు యశోద సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి, హైదరాబాద్ నందు జరిగిన శస్త్ర చికిత్స (టి ఎ హెచ్ + బి ఎస్ ఓ డిఓఎన్ఇ) కు అయిన వైద్య ఖర్చుల నిమిత్తము తాను భరించిన రూ. 1,72,000/- ను రీయింబర్సు చేయమని శ్రీ పి. వెంకటేశ్వర రావు, సహాయ విభాగాధికారి (ఎస్.సి) వారు కోరడమైనది.

2. పై 5 వ నిర్దేశములో, ముఖ్య కార్యనిర్వహణాధికారి, డా. ఎన్ టి ఆర్ వైద్య సేవా ట్రస్ట్ వారు సదరు వైద్య బిల్లులను పరిశీలించి, స్థూల మొత్తం రూ. 1, 53,501/- గాను మరియు నికర మొత్తం రూ. 31,338/- గాను ధృవీకరించారు.

3. పై 6 వ నిర్దేశములో, ఎ.పి.ఐ.ఎమ్.ఎ నియమాలు, 1972 లోని ఉత్తర్వులను సడలిస్తూ, స్థూల మొత్తం రూ. 1, 53,501/- ను మంజూరు చేయమని శ్రీ పి. వెంకటేశ్వర రావు, సహాయ విభాగాధికారి (ఎస్.సి) ((రిటైర్డ్) వారు అభ్యర్థించడమైనది.

4. ఆర్థిక (ఎఫ్ఎమ్ యు. హెచ్ ఎమ్ & ఎఫ్ డబ్లు) శాఖ వారి అనుమతి తో పై ప్రతిపాదనను స్టాండింగ్ కమిటీ ముందు వారి సిఫారసుల నిమిత్తం పెట్టడమైనది.

5. పై 7 వ నిర్దేశములో, శ్రీ పి. వెంకటేశ్వర రావు, సహాయ విభాగాధికారి (ఎస్.సి) ((రిటైర్డ్) వారికి, ఎ.పి.ఐ.ఎమ్.ఎ నియమాలను సడలిస్తూ, రూ. 80,000/- మంజూరు చేయవలసినదిగా స్టాండింగ్ కమిటీ సిఫారసు చేసినది.

(త్రిప్పి చూడుము)

6. స్టాండింగ్ కమిటీ వారి సిఫారసుల మేరకు ఎ.పి.ఐ.ఎమ్.ఎ నియమాలు, 1972 లోని ఉత్తర్వులను సడలిస్తూ మరియు ప్రత్యేక కేసుగా పరిగణిస్తూ, శ్రీ పి. వెంకటేశ్వర రావు, సహాయ విభాగాధికారి (ఎస్.సి) ((రిటైర్డ్) వారికి తన భార్యకు యశోద సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి, హైదరాబాద్ నందు జరిగిన శాస్త్ర చికిత్స (టి ఎ హెచ్ + బి ఎస్ ఓ డిఓఎన్ఇ) కు అయిన వైద్య ఖర్చుల నిమిత్తము రూ.80,000/- (అక్షరాల ఎనభై వేల రూపాయలు మాత్రమే) లను ప్రభుత్వం మంజూరు చేయడమైనది.

7. పై పేరా-6 నందు మంజూరు చేసిన మొత్తమును ఈ క్రింది ఖాతాకు ఖర్చు వ్రాయవలయును.

2071	పింఛను మరియు ఇతర పదవీ విరమణ ప్రయోజనాలు
01	సివిల్
ఎమ్ హెచ్ 800	ఇతర వ్యయాలు
ఎస్ హెచ్ (05)	అన్ని రకాల పింఛనుదారుల యొక్క మెడికల్ రీయింబర్సుమెంట్
040	పింఛను ఖర్చులు
043	మెడికల్ రీయింబర్సుమెంట్

8. సాధారణ పరిపాలన (చెల్లింపులు-ఎ) శాఖ వారు పైన మంజూరు చేసిన మొత్తమును పై పద్దు కు జమ చేసి, శ్రీ పి. వెంకటేశ్వర రావు, సహాయ విభాగాధికారి (ఎస్.సి) ((రిటైర్డ్) కి చెల్లించవలయును.

9. పై ఉత్తర్వులను, ఆర్థిక శాఖ వారి సమ్మతి తో వారి యు.ఓ.సంఖ్య.42028/403/ ఎఫ్ఎమ్ యు. హెచ్ ఎమ్ & ఎఫ్ డబ్లు్య/2018, తేది. 15.07.2018 మేరకు జారీ చేయడమైనది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

అనిల్ చంద్ర పునేఠ
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

క్రింది వారికి:
శ్రీ పి. వెంకటేశ్వర రావు, సహాయ విభాగాధికారి (ఎస్.సి) ((రిటైర్డ్)
సాధారణ పరిపాలన (చెల్లింపులు-ఎ) శాఖ (జతపరచడమైనది)
ఉప చెల్లింపులు మరియు ఖాతాల అధికారి, ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ శాఖ, వెలగపూడి
సాధారణ పరిపాలన (ఎఆర్) శాఖ
ఆర్థిక (ఎఫ్ఎమ్ యు. హెచ్ ఎమ్ & ఎఫ్ డబ్లు్య) శాఖ

// ఉత్తర్వులమేరకు జారిచేయడమైనది //

విభాగాధికారి (ఎస్.సి)